## క్లుప్తంగా

### మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

సోంపేట: మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బేసి రామచంద్రాపురం పంచాయతీ పరిధిలోని జీడి పుట్టుగ, జేపీ కొత్తూరు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రావు, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ

సంతబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మేఘవరం సచివాలయం పరిధి సూరాడివానిపేట, గుడ్డి మేదపేట, మరువాడ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ పి.సునీతరెడ్డి, ఎంపీటీసీ ఎస్.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యానవన వర్సిటీ కార్యక్రమాలకు ఆహ్వానం

మందస: మందస మండలంలోని భేతాళపురం గ్రామానికి చెందిన డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్‌కు అన్నమయ్య, కడప జిల్లాల్లో జరిగే ఉద్యానవన యూనివర్సిటీ ప్రత్యేక కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానం అందింది. వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగే యూనివర్సిటీ కార్యక్రమాలకు హాజరు కావాలని వీసీ డాక్టర్ టి.జానకిరాం నుంచి లేఖ అందిందని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఉద్దానం సమస్యలు వివరిస్తానని చెప్పారు.

### ఇరువర్గాలపై కేసు నమోదు

ఇచ్ఛాపురం: పట్టణంలోని ఒక ఇంటి విషయంలో ఇరువర్గాలపై కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. స్థానిక విలేకరుల కాలనీలో బుధవారం రాత్రి ఇసురు భాస్కర్ రెడ్డి, గుజ్జు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ఒక ఇంటి విషయంలో జరిగిన ఘర్షణలో పరస్పర ఫిర్యాదుల మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

# ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: పెంటూరు గ్రామంలో...



కోటబొమ్మాళి: శ్రీజగన్నాథపురంలో...



వజ్రపుకొత్తూరు: బట్టుపాడు గ్రామంలో...



కోటబొమ్మాళిలో సర్పంచ్ సంజీవరావు ఆధ్వర్యంలో...

# తెల్లదోమ తెగులుపై అప్రమత్తం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉద్యానవన శాఖాధికారులు

మందస: ఉద్యానవన పంటలకు సోకుతున్న తెల్లదోమ తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యానవనశాఖాధికారి ఆర్.వి.వి.ప్రసాద్, ఆమదాలవలస కేవీకే విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ నీలవేణి అన్నారు. మందస మండలం నారాయణపురం పంచాయతీలో గురువారం పలాస, మందస మండలాల ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకర దాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల్లో రూగోస్ సర్పిలాకార తెల్లదోమ తీవ్రత అధికంగా ఉందన్నారు. వీఏఏలు, వీహెచ్‌ఏలు తెల్లదోమ ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో తోటబడి, వ్యవసాయ సలహామండలి, రైతు సంఘాల ద్వారా చైతన్యం చేయాలన్నారు. ముందుగా నారాయణపురం రైతు భరోసా కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో హెచ్‌ఏ శంకర్‌దాసు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అనంతరం కరపత్రాలు, పోస్టర్లు, పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఏ జగన్మోహనరావు, సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ గొరకల పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకుడు గొరకల కేశవరావు, ఆర్బీకే ఇన్‌చార్జి కె.వెన్నెల, రైతులు, వీఏఏలు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకుడు కణితి



కణితి విశ్వనాథం సంస్మరణ సభలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

టెక్కలి: ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందజేయాలనే నాయకులకు దివంగత మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం ఆదర్శప్రాయుడని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కొనియాడారు. గురవారం టెక్కలిలో బీఎస్ అండ్ జేఆర్ విద్యా సంస్థల అధినేత కోత మురళీధర్ అధ్యక్షతన కణితి సంస్మరణ సభ నిర్వహించారు. ఎంపీగా కొనసాగిన కాలంలో జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కె.రామ్మోహన్‌రావు, చింతాడ మంజు గణపతి, కోత మధు, సత్తారు సత్యం, పి.పరమేశ్వరరావు, పి.దేవానంద్, జి.వి.రెడ్డి మాస్టారు, డి.రమేష్‌కుమార్, టి.బి.జీ.గుప్తా, కె.ధర్మారావు, సీహెచ్.పార్వతీశం, హెచ్.ఉదయ్, ఎన్.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

### కౌన్సిల్ సమావేశం రేపు

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని కౌన్సిల్ సమావేశ మందిరలో శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

### విద్యావాహిని విజయకేతనం



విజేతలను అభినందిస్తున్న విద్యా వాహిని యాజమాన్యం

కాశీబుగ్గ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలాస-కాశీబుగ్గ శ్రీవిద్యా వాహిని జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురువేశారు. ప్రథమ సంవత్సరంలో రోల్ల మౌనిక 463/470, ద్వితీయ సంవత్సరంలో నీలాపు ధనలక్ష్మీ 985/1000, పండా దమయంతి 982/1000, ఇంగ్లిష్ మీడియంలో పంకు హేమలత 977/1000 అత్యధిక మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 400 పైబడి 40 మంది విద్యార్థులకు, 900 పైబడి 25 మంది విద్యార్థులకు మార్కులు వచ్చాయి. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి

ఇచ్ఛాపురం రూరల్: అందరి భాగస్వామ్యంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో కె.రామారావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పట్టణంలో సర్పంచ్ నగిరి ప్రభావతితో కలిసి బోర్‌వెల్, రహదారి పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సూర్యతేజ హవా



విజయ సంకేతం చూపుతున్న సూర్యతేజ విద్యార్థులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో సూర్యతేజ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో 987 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచినటువంటి ఆకుల శర్మ, ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో 463/470 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచిన బమ్మిడి దేవకిలను కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ దానేటి పద్మజి ఆధ్వర్యములో గురువారం అభినందించారు. ప్రథమ సంవత్సరంలో 400 నుంచి 470 మార్కుల మధ్య 62 మంది, ద్వితీయ సంవత్సరంలో 900 నుంచి 1000 మార్కులు మధ్య 42 మంది విద్యార్థులు నిలవడం గొప్ప విషయమన్నారు. ఈ విజయానికి దోహదపడిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నరేంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజులు ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నరేంద్ర యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, ఎంపీపీ బోర పుష్ప, ఏపీ రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారావు రౌళో, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, చాట్ల తులసీదాస్ రెడ్డి, కడియాల ప్రకాష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# అసత్య ప్రచారాలు మానుకోవాలి



సమావేశంలో పాల్గొన్న ఇన్నేశుపేట గ్రామస్తులు

ఇచ్ఛాపురం రూరల్: తమ గ్రామమంతా కలసికట్టుగా ఉంటున్నామని, అయినా కొంతమంది సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం తగదని ఇన్నేశుపేట గ్రామస్తులు అన్నారు. ఈ మేరకు గురువారం గ్రామపెద్దలంతా సమావేశమయ్యారు. ఇసురు చంద్రశేఖరం కుటుంబంలో ఏర్పడిన సమస్య ఇప్పటికే పోలీస్‌స్టేషన్, కోర్టుల్లో ఉండడగా, అదే అంశాన్ని ప్రస్తావిస్తూ తమ గ్రామంపై కొంత మంది వ్యక్తులు మీడియాను తప్పుదోవ పట్టించి అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మరోసారి నిందలు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ అంశంపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## సంక్షిప్తంగా..

**దళిత ద్రోహి చంద్రబాబు**

ఇచ్ఛాపురం రూరల్: అధికారంలో ఉన్నప్పుడు దళితుల అభ్యున్నతిని ఏమాత్రం పట్టించుకోని ద్రోహి చంద్రబాబు అని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావులు అన్నారు. ఇచ్ఛాపురం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం వారు మాట్లాడుతూ.. దళితులుగా పుట్టాలని ఎవరు అనుకుంటారని హేళనగా మాట్లాడిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఆయనను దళితులు నమ్మే పరిస్థితి లేదని తెలియజేశారు.

**మహిళా పక్షపాత ప్రభుత్వమిది**

కాశీబుగ్గ: వైఎస్సార్‌సీపీది మహిళా పక్షపాత ప్రభుత్వమని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో మెప్మా డిపార్ట్‌మెంట్ అధికారులు, ఆర్‌పీలతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో ఐబీ బెవర రాము, టీఎంసీ బోర భాస్కరరావు, సీవో స్వప్నకుమారి పాల్గొన్నారు.

**వాహనాల వేలంపాట నేడు**

మందస: స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో ఇటీవల పట్టుబడిన వాహనాలకు శుక్రవారం వేలంపాట నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ వై.రవికుమార్ తెలియజేశారు. ఎస్‌ఈబీ, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సవరణ చట్టం కేసుల్లో రెండు ఆటోలు, రెండు మోటార్ సైకిళ్లు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.1000లు చెల్లించి, వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

**ఫీల్డ్ అసిస్టెంట్లదే బాధ్యత**

కోటబొమ్మాళి: ఉపాధి వేతనదారులకు బీమా నమోదు చేయించాల్సిన బాధ్యత టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లదేనని ఎంపీడీవో నిశ్చల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి వేతనదారులకు బీమా నమోదుపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధి విజిలెన్సు అధికారి బీవీ లవరాజు, లూద మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**తక్కువ పెట్టుబడితో దిగుబడులు**

ఇచ్ఛాపురం రూరల్: అతి తక్కువ పెట్టుబడితో తయారు చేసిన ఘన జీవామృతంతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని ఏపీ ప్రకృతి వ్యవసాయం పీఆర్పీ జాడు తులసీరావు అన్నారు. మండలంలోని పాయితారిలో ఘన జీవామృతం తయారీ విధానాన్ని గురువారం తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.


